## చురుకైన పద్ధతిలో పరీక్షలకు

# సిద్ధం కావాలి


- లక్ష్యాన్ని ఎంచుకొని అందుకనుగుణంగా చదవాలి
- ఆరోగ్యాన్ని అత్యంత జాగ్రత్తగా కాపాడుకోవాలి
- పదిలో వంద శాతం ఫలితాలు సాధించాలి
- స్వీయ అనుభవంతో విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని మేల్కొలుపు



**పాలకుర్తి నవభూమి మార్చ్ 4** చురుకైన పద్ధతిలో పరీక్షలకు సిద్ధం కావాలని,పరీక్షల సన్నద్ధకు తెలివిగా వ్యవహరించి లక్ష్యాన్ని ఎంచుకుని అందుకు అనుగుణంగా చదవాలని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పిలుపు నిచ్చారు.మంగళవారం, జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ కేంద్రం బషారత్ ఫంక్షన్ హాల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు చేపట్టిన వినూత్న కార్యక్రమమైన విజయోస్తులో భాగంగా మండల స్థాయి ప్రేరణను నిర్వ హించారు..ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ను అధికారులు మర్యాద పూర్వకంగా కలసి గౌరవ ఆహ్వాన%శీ%తోపలుకుతూ ఘనంగా స్వాగతించారు.అన%శీ%తరం పూల మొక్కలు అందజేశారు.సరస్వతి దేవి చిత్రపటం వద్ద కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.పది పరీక్షలకు మరో 15 రోజుల సమయం మాత్రమే ఉన్నందున ప్రాధాన్యత కలిగిన అంశాలపై పట్టు సాధించే దిశగా నిరంతర సాధన చేయాలన్నారు.ప్రతి విద్యార్థి కనీసం ఆరున్నర గంటలు నిద్రపోవాలని, అప్పుడే మెదడు పని తీరు మెరుగ్గా పనిచేస్తుందని, చదివినవన్ని గుర్తుంటాయన్నారు. సమయానికి తగ్గట్లుగా ఆహారం తీసుకోవాలని, సురక్షిత తాగునీరు సేవించాలని, ప్రతి రోజూ రివిజన్ చేసి పరీక్షలకు సన్నద్ధం కావాలని, చేతిరాత ద్వారా ప్రదర్శన నైపుణ్యాలను అలవర్చు కోవాలన్నారు. రానున్న ప్రీ-ఫైనల్ పరీక్షలు ఎంతో కీలకమని,ఆపరీక్షలను సమయాను గుణంగా రాయాలని, ఇచ్చిన 3 గంటల్లో మూడు సెక్షన్ ల వారీగా ప్రశ్నలకు సమాధానాలు రాయాలని, బిట్ పేపర్ కూడా పూర్తిచేయాలన్నారు. విజయోస్తు గణితం స్మార్ట్ లెర్నింగ్ మెటీరియల్లోని అన్ని అంశాలను క్షుణ్ణంగా సాధన చేయాలని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు చురుకైనపద్ధతిలో పరీక్షలకు సిద్ధంకావాలని తెలివిగా వ్యవహరించాలని, వెనుకంజలో ఉన్న సబ్జెక్టులపై ఎక్కువదృష్టి సారించాలని,తెలిపారు.భయాన్ని వీడి ,ఉన్న ఈతక్కువ సమయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వృథా చేయరాదని, వందశాతం ఫలితాలను సాధించాలన్నారు, లక్ష్యాన్ని నిర్దేశించుకొని అందుకు అనుగుణంగా చదవాలని అందరికీ వార్షిక పరీక్షల శుభాకాంక్షలు తెలియజేశారు.పరీక్షలభయాన్నివిద్యార్థుల్లో నుంచి తొలగించే విధంగా కౌసెల్లింగ్ కోసం ఉపాధ్యాయులను నియమించాలన్నారు.వారికి ఈకౌన్సిలింగ్ ద్వారా ఉత్ప్రేరణ కలిగించాలని,ఏదైనా సబ్జెక్టులో వెనుకంజ ఉండే విద్యార్థులను దత్తత తీసుకోవాలని ఆన్నారు అటువంటి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, చదివించాలని, అందుకు తగిన ప్రణాళిక కార్యాచరణను తయారుచేయాలని ఉపాధ్యాయులకు,అధికారులకు కలెక్టర్ సూచించారు అదే విధంగా నాన్నకుతొమ్మిదో తరగతి చదువుతున్న సమయంలో మధ్యలోనే (అక్టోబర్) వేరే ఊరికి బదిలీ అవ్వడం జరిగిందనీ కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా వేరే ఊరి బడిలో నేరుగా పదవ తరగతిలోకి అడుగుపెట్టినందున, ఎక్కువ సమయం లేనందున గత సంవత్సరాల పేపర్లను నిత్యం రివిజన్ చేశానని కలెక్టర్ విద్యార్థులకు గుర్తు చేశారు.గత సవంత్సరం లోని అత్యంత ముఖ్యమైన అంశాలను సాధన చేశానన్నారు, తద్వారా 600కి 530 మార్కులు వచ్చాయని స్వీయఅనుభవాన్ని విద్యార్థులకు పాఠాలుగా వివరించన కలెక్టర్ వారిలో ఉత్తేజాన్ని కలిగించి , మరింతగా ప్రోత్సహించారు.అంతకుముందు విద్యార్థులతో మమేకమై గణితంలోని పలు అంశాలపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అందుకు విద్యార్థులు సమాధానమిస్తూ గణితంలోని గ్రాఫ్స్,మెన్సూరేషన్, పాలినా మియల్స్, స్టాటిస్టిక్స్,సెట్స్, తదితర అంశాల గురించి కలెక్టర్కు వివరించారు.ఈకార్య క్రమంలో డీఈఓ రమేష్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రాములు, ఏఎంఓ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





నవభూమి వరంగల్

అనుబంధం

05 మార్చి ,2025 బుధవారం పేజిలు:4

www.epaper.navabhoomi.in


## జైపాల్ సింగ్ ముండా విగ్రహప్రతిష్ట

# పనులు ప్రారంభం



**మంగపేట,మార్చి 4 (నవభూమి)**:ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో ఆదివాసీల ఆరాధ్య దైవము భారత రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ 6వ షెడ్యూల్ రూపకర్త రాజ్యాంగ నిర్మాత జైపాల్ సింగ్ ముండా విగ్రహ ప్రతిష్ట గురించి మంగపేట మండల కేంద్రము బొడ్రాయి సెంటర్ లో పునాదులు తీయడం మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య మాట్లాడుతూ 1946 డిసెంబర్ లో రాజ్యాంగ పరిషత్ కొత్త రాజ్యాంగం పై చర్చిస్తున్నప్పుడు నెహ్రూ పటేల్ అంబేద్కర్ మరియు సరోజినీ నాయుడు ప్రజాస్వామ్యం ప్రాథమిక హక్కులు మరియు స్వేచ్ఛపై ప్రసంగిస్తున్నప్పుడు ఆ తర్వాత 1946 డిసెంబర్ 16 నా ఒక కొత్త స్వరం వినిపించింది అది మొదటిసారి జైపాల్ సింగ్ ముండా మాట్లాడుతూ ఇలా అన్నారు నేను మిలియన్ల మంది తెలియని ఆదివాసీల సమూహాల తరపున మాట్లాడడానికి ఎదిగాను నేను ఒక జంగ్లీ ఆదివాసిని అయినందుకు గర్వపడుతున్నాను అనిఅన్నారు.మీరు గిరిజనులకు ప్రజాస్వామ్యాన్ని బోధించలేదు మీరు వారి నుండి ప్రజాస్వామ్య మార్గాలను గ్రహించాలి గిరిజనులు భూమిపై అగ్రగామి డెమోక్రటిక్ వ్యక్తులు అని అన్నారు1950 సంవత్సరంలో తాజా ప్రజా సమస్య సమాజంలో గిరిజన హక్కులు మరియు భాగస్వామ్యం కోసం ఆదివాసి సభ ను అఖిల భారత ఆదివాసి మహాసభ గా మార్చాడు జైపాల్ సింగ్ ముండా అనేక భాగాలకు చెందిన వ్యక్తి నిష్ఠుడైన రచయిత అద్భుతమైన ప్రజావాక్త దిగ్గజ హాకీ కెప్టెన్ దురదృష్టీ గలవాడు దేశభక్తుడు మరియు గిరిజన వ్యవహారాల కోసం అతను ఎల్లప్పుడూ ఆదివాసి సంస్కృతి చరిత్ర భాష సాహిత్యం సంస్కృతిక విజ్ఞానం మరియు కళా నైపుణ్యం కోసం శ్రమించిన అలసిపోని ప్రచారకుడు ఆదివాసుల కోసం ప్రత్యేక దేశం కావాలని పోరాటం చేశాడు అని విరయ్య అన్నారు.ఈ కార్యక్రమాంలో మన్యసిమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య, మంగపేట మండలం ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షుడు పోలే బోయిన ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, ఉపాధ్యక్షుడు పూనెం రాములు, సలహాదారులు తోలేం నరసింహారావు, ఆదివాసి ప్రజాసంఘాల నాయకులు పొదెం నాగేష్, తోలేం సుధాకర్, కొమరం రవి, పూనెం ప్రశాంత్, జబ్బ నరేష్, కురుసం రమేష్, కబ్బాక లక్ష్మణ్, పాయం సతీష్, అనెబోయిన సమ్మయ్య, పొదెం లక్ష్మయ్య, పిట్టల సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## 2025-నీట్ పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

# ఇసుక క్వారీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

## ఆదివాసీ సేన మండల అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ



**మంగపేట, మార్చి 04(నవభూమి):** మండలంలోని చుంచుపల్లి గ్రామం లోని చెంచులక్ష్మి ఎస్టి ఇసుక క్వారీ సొసైటీ, నరసింహ స్వామి ఎస్టీ ఇసుక క్వారీ సొసైటీలకు సంబందించిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆదివాసీ సేన మండలం అధ్యక్షులు పోలేబోయిన ఆదినారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని చుంచుపల్లిలో స్థానిక విలేకరులతో పోలేబోయిన ఆదినారాయణ మాట్లాడుతూ చుంచుపల్లి గ్రామంలోని ఒకటవ నెంబర్ ఇసుక రీచ్ కు సంబంధించి 2022 సంవత్సరంలో ఒక లక్ష క్యూ మీటర్లకు గాను ఒక్క క్యూబిక్ మీటర్ కు 220 రూపాయలు అందులో గిరిజన సోసైటీకి ఒక్క క్యూబిక్ మీటర్ కు 40 రూపాయలు, రైజింగ్ కాంట్రాక్టు కు ఒక్క క్యూబిక్ మీటర్ కు 180 రూపాయలు చొప్పున టీజీఎండీసీ చెల్లించాలని మొత్తం ఒక లక్ష క్యూబిక్ మీటర్లకు గిరిజన సొసైటీకి 40 లక్షల రూపాయలు రావాల్సి ఉందని అన్నారు. అదే విధంగా 2023 %-% 2024 సంవత్సరంకు సంబంధించి మూడు, నాలుగు నెంబర్లకు సంబంధించి ఒక్కో క్వారీకి 40 లక్షల చొప్పున రెండు క్వారీలకు మొత్తం 80 లక్షల రూపాయలు రావాల్సి ఉందని అన్నారు. అదే విధంగా ఐదవ నెంబర్ ఇసుక రీచ్ కు సంబంధించి నరసింహ స్వామి ఎస్టీ సొసైటీకి 40 లక్షల రూపాయలు రావాల్సి ఉందన్నారు. మొత్తంగా నాలుగు ఇసుక క్వారీలకు సంబందించి సుమారుగా ఒక కోటి 60 లక్షలు రావాల్సి ఉందన్నారు. ఇట్టి బిల్లులను టీజీఎండీసీ హైదరాబాద్, స్థానిక ఏటూరునాగారం టీజీఎండీసీ పిఓ పర్యవేక్షణలో నాలుగు ఇసుక క్వారీలకు సంబందించిన వే బిల్లులు, సంబందిత పత్రాలను పరిశీలించి గిరిజన సొసైటీలకు, రైజింగ్ కాంట్రాక్టర్లకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని పోలేబోయిన ఆదినారాయణ కోరారు. ఇసుక క్వారీలకు సంబంధించి ఈసీ పర్మిషన్లు గడువు దాటి సంవత్సరం అయిందని, నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకొని చుంచుపల్లి గ్రామంలోని గిరిజన సొసైటీలకు రావలసిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆదినారాయణ కోరారు. పెండింగ్ బిల్లులు అందితే గిరిజనులు ఆర్థికంగా ఎదుగుతారని ఈ విషయంపై స్థానిక మంత్రి , ఏటూరునాగారం టీజీఎండీసీ పిఓ, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పెండింగ్ బిల్లులు వచ్చేలా చూడాలని ఆదినారాయణ కోరారు.

# మామిడిగూడెంలో ప్రారంభమైన సమ్మక్క సారళమ్మ జాతర

**మంగపేట, మార్చి 04(నవభూమి):** ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు మామిడిగూడెం గ్రామం శ్రీ సమ్మక్క సారక్క జాతర పండగను ఆదివాసీ గిరిజన్లు వారి యొక్క విలవేల్పుల పండగను వారి కుల సంప్రదాయ సంస్కృతి ప్రకారం డోలు వైద్యాల తో ఘనంగా జరుపు కుంటారు. మంగళవారం నుండి శనివారం వరకు జరుపుకుంటున్న శ్రీ సమ్మక్క సారక్క జాతర పండగను జరుపుకొంటారు. దీన్నిలో మొదటగా అనగా మంగళవారం గుడి యొక్క మండె మెలుగుట కార్యక్రమంలో గ్రామస్తులు అందరు నిష్టతో పరిశుభ్రతతో ఉండి గుడి మండ మెలుగుట చేస్తారు దీన్ని గుడి మండ మెలుగుట అంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నల్లెబోయిన లక్ష్మణ్ రావు జెజ్జరి సమ్మయ్య, పాయం అచ్చయ్య, నల్లెబోయిన మాణిక్యం,యాలం కాంతారావు, ఎట్టి కృష్ణమూర్తి, రాంబాబు,కల్తి,పూనెం వెంకటేశ్వర్లు, మహిళలు మారబోయిన శ్రీనాద్, పూనెం జనార్ధన్, యాత్ పిల్లలు కల్తి ఆనంద్ కుమార్, కుంజా సుధాకర్, చేరుకుల మాస్, ఎన్. శ్రీ శాంత్, యాలం రాజశేఖర్ తదితరులు పాలొగొన్నారు.



# 2025-నీట్ పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్4** మే 4న జరగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025 పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాల ఎంపిక కోసం మంగళవారం జిల్లా కేంద్రంలోని గీతాంజలి పబ్లిక్ పాఠశాల, సెయింట్ మేరీస్ పాఠశాల, క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలను డీసీపీ రాజ మహేంద్ర నాయక్ ఏఎస్పీ పండరి చేతన్ నితిన్లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి,పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా నుంచి (850)మంది విద్యార్థులు ఈనీట్ పరీక్షను రాయనున్నట్లు నిర్వహణ కోసం పరీక్ష కేంద్రాల ఎంపికకు నియమనిబంధనల ప్రకారం అందులో ఉండాల్సిన మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందీ లేకుండా పరీక్ష రాసేందుకు వీలుగా బెంచీలు, కుర్చీలు, తాగునీరు, మూత్రశాలలు, సీసీ కెమెరాల పనితీరు, తరగతి గదులు, లైటింగ్, ఫ్యాన్లు, భద్రత దృష్ట్యా ప్రహరి గోడ, విద్యుత్ సరఫరా, తదితరాల వంటి సౌకర్యాలను పర్యవేక్షించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డీఈఓ రమేష్, జీసీడీఓ గౌసియా బేగం, నీట్ జిల్లా కో-ఆర్డి నేటర్ శిల్పా,సీఐ ప్రభాకర్రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని

# ఘనంగా నిర్వహించుదాం

- ప్రతి కుటుంబంలో ప్రతి మహిళను గౌరవిద్దాం
- ప్రజాసంఘాల నాయకుడు పీక కిరణ్



**కాటారం,మార్చి 4 నవభూమి ప్రతినిధి:**మార్చ్ 8 ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఇంటింటా జరుపుకుందాం అని,ప్రతి ఇంట్లో ప్రతి మహిళను గౌరవంగా సన్మానిద్దాం అని,మా ఇంట్లో మేము సిద్ధం,మీ ఇంట్లో మీరు సిద్ధమేనా! అని ప్రజా సంఘాల నాయకుడు పీక కిరణ్ అన్నాడు.ప్రతి ఇంట్లో మహిళలు పొద్దున లేచింది మొదలు సాయంత్రం నిద్రపోయే వరకు కుటుంబ పరమైన అన్ని పనులు చేస్తూ కుటుంబ సభ్యుల అన్ని అవసరాలను తీరుస్తూ చక్కని ఆహారాన్ని వండి వడ్డిస్తున్నారు.కుటుంబ సభ్యుల అందరి ఆరోగ్యాన్ని కాపాడుతూ,ఆనందాన్ని పంచుతూ ఆయుష్షుని పెంచుతున్నారు.ప్రతి ఇంట్లో స్త్రీలు వెల కట్టలేని శ్రమ చేస్తున్నారని,అయినా మహిళలపై చిన్న చూపు వారి చిరునామాగా మారిందన్నారు. విద్యా,ఉద్యోగ,వ్యాపార,ఆర్థిక,సామాజిక, రాజకీయ,సాంస్కృతిక తదితర అన్ని రంగాల్లో చాలామంది మహిళలు రాణిస్తున్నారు అని పేర్కొన్నాడు.అయినప్పటికీ మహిళలపై గృహ హింస, సామాజిక హింస,హత్యలు,అఘాయిత్యా లు,అత్యాచారాలు,వేధింపులు రోజురోజుకి పెరుగు తూనే ఉన్నాయన్నారు.మహిళలకు సమాన అవకాశాలు కల్పించడంలో సమాజంతో పాటు ప్రభుత్వాలు కూడా పూర్తిగా విఫల మవు తున్నాయని పేర్కొన్నాడు.మహిళా సాధికారిత ఎండమావి గానే మిగిలిపోతుందని,వివిధ హోదా ల్లో ఉన్న పురుషులు ప్రపంచ మహిళా దినోత్సవం రోజున సభలు సమావేశాలు పెట్టి మహిళలను ఘనంగా సన్మానిస్తూ,పొగుడుతూ ఆకాశానికి ఎత్తు తున్నారని,కానీ ఆ మరుక్షణమే సమాజంలో, కుటుంబంలో మహిళల పట్ల వివక్షత,అణిచి వేతకు పాల్పడుతూ పురుషాధిక్యతను ప్రదర్శిస్తున్నారు అని అన్నారు.స్త్రీ పురుషుల సమాన హక్కులు,సమాన అవకాశాలు,సమాన గుర్తింపు అనేవి చట్టాలకు మాత్రమే పరిమిత మైనవని, సమాజాన్ని,ప్రజలను చేరలేక పోయాయి అని తెలిపాడు.ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం రోజున ప్రతి ఇంట్లో ప్రతి మహిళను ఆ ఇంట్లో పురుషులు ఘనంగా సన్మానించడం ద్వారా ఆ ఇంట్లో ఉన్న పురుషులు, యువకులు, పిల్లలకు మహిళల పట్ల గౌరవం,వారి శ్రమ పట్ల అవగాహన కలిగించడానికి ఇది ఒక అవకాశంగా, సాధనంగా ప్రజా సంఘాలుగా మేము భావిస్తున్నాం అని తెలిపాడు.దీనిపై సమాజంలో చర్చకు, ఆచరణకు ఆహ్వానిస్తున్నామని,అన్ని ప్రాంతాల్లో,అన్ని చోట్ల,అన్ని స్థాయిలలో చర్చ చేస్తూ ఆచరించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నామని,సమాజ మార్పుకు నాంది పలుకుదాం,స్త్రీలను గౌరవిద్దాం అని పీక కిరణ్ ఒక ప్రకటనలో తెలియజేసాడు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలి

- నిరంతరం అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**పాలకుర్తి నవభూమి మార్చ్4** విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని,నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. మంగళ వారం జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో గల 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఉప కేంద్రం నిర్వహణ తీరును, ఫ్యూజ్ కనెక్షన్, విద్యుత్ డిమాండ్ తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. లాగ్ బుక్కు తనిఖీ చేసి రికార్డుల్లో వివరాలను సరైన విధంగా నమోదు చేయాలన్నారు. అలాగే ఆన్లైన్లో పొందుపరచాలని, అదే విధంగా విద్యుత్ ప్రజావాణి గురించి ఆరా తీశారు. విద్యుత్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రజల ఫిర్యాదులను ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని సూచించారు. ట్రిప్ అయితే వెంటనే స్పందించాలని, వేసవి కాలంలో ఎక్కడా కూడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, విద్యుత్ కొరత రాకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈక్రమంలో విద్యుత్ అధికారులు కలెక్టర్కు వివరిస్తూ నియోజక వర్గ పరిధిలో10 సబ్ స్టేషన్లు ఉన్నాయని, సమర్థవంతంగా పనిచేస్తున్నాయన్నారు. ఈతనిఖీలో కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీనివాస్,ఆర్ఐ రాకేష్, సబ్ ఇంజనీర్ ఆపరేటర్ నయీం, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ స్టాఫ్ నర్స్ అభినయకు చిరు సత్కారం



**కాటారం,మార్చి 4 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన్ ఔషది వారోత్సవాలలో భాగంగా మండలంలో ఉత్తమ విధులు నిర్వహించిన ట్రైబల్ వెల్ఫేర్ స్టాఫ్ నర్స్ అభినయ ను మంగళవారం రోజున ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో వైద్య సిబ్బంది శాలువాతో చిరు సత్కారం చేసారు.అనంతరం స్వీట్లు తినిపించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్య క్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.ఉమాదేవి, వైద్యాధికారులు డాక్టర్.మౌనిక,డాక్టర్.హారిక, ఎమ్ఎల్ఎచ్పి డాక్టర్లు వందన,ప్రియాంక,గీతా, తిరుపతి రెడ్డి,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో ఇంటర్ పరీక్షల భద్రత కట్టుదిట్టం - ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**మహబూబాబాద్ టౌన్ మార్చ్ 4, నవభూమి:** మార్చ్ 5వ తేదీ నుండి 22 వరకు జరగనున్న ఇంటర్‌మీడియట్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు.జిల్లాలోని 20 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 6,995 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన పేర్కొన్నారు. పరీక్షల సందర్భంగా 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు చెప్పారు.పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు, లౌడ్‌స్పీకర్లు మూసివేయాలని సూచించారు. 200 మీటర్ల పరిధిలో ప్రజలు గుమిగూడకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అభ్యర్థులు హాల్ టికెట్‌లో పేర్కొన్న సమయానికి పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు, పెన్‌డ్రైవ్‌లు, బ్లూటూత్ డివైజ్‌లు, ఎలక్ట్రానిక్ వాచ్‌లు, కాలిక్యులేటర్లు, వాలెట్లు తీసుకువెళ్లడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు.పరీక్ష కేంద్రాల ప్రధాన గేట్ వద్ద పోలీసులు కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తారని, విద్యార్థులు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

### రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు -

# పొలంబాటలో అధికారులు

**మహబూబాబాద్ టౌన్, మార్చి 4 నవభూమి:** రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడంలో భాగంగా విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని మహబూబాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ జె. నరేష్ తెలిపారు. మంగళవారం కొత్తగూడ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇప్పటి వరకు 185 పొలంబాట కార్యక్రమాలు చేపట్టామని, ఇందులో 1565 వంగిన విద్యుత్ స్థంబాలు, 2522 లూజ్ లైన్లు, 2685 మధ్య స్థంబాలు ఏర్పాటు చేశామని వివరించారు. ట్రాన్స్‌ఫార్మర్ల వైఫల్యాలను నివారించేందుకు సరైన ఎర్తింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కెపాసిటర్లు, ఆటో స్టార్టర్లపై అవగాహన:రైతులు తమ మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని సూచించారు. దీని ద్వారా మోటార్ల పనితీరు మెరుగవుతుందని, లో వోల్టేజ్ సమస్యలు తగ్గుతాయని తెలిపారు. అలాగే, ఆటో స్టార్టర్లను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.జీరో



విద్యుత్ ప్రమాదాల లక్ష్యంతో చర్యలు: విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు డీఈ (టెక్నికల్) అధికారులను సేఫ్టీ అధికారులుగా నియమించామని,రైతులకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.రైతులు స్వయంగా విద్యుత్ పనులు చేయకూడదని హెచ్చరించారు.సురక్షిత విద్యుత్ సరఫరా కోసం చర్యలు:తక్కువ ఎత్తులో ఉన్న 123 ట్రాన్స్‌ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచామని, 121 డబుల్ ఫీడింగ్, 110 లో లెవెల్ లైన్ క్రాస్సింగ్స్ ను సరిచేసినట్లు వివరించారు.హార్వెస్టర్ల వల్ల ప్రమాదాలు జరగకుండా తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్ల స్థానంలో 9.1 మీటర్ల విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తినా 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు సంస్థ కట్టుబడి ఉందని సూపరింటెండింగ్ ఇంజనీర్ స్పష్టం చేశారు.

### మహబూబాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో

# పోలీస్ సిబ్బందితో దర్బార్ సమావేశం







**మహబూబాబాద్ టౌన్ మార్చ్ 04, నవభూమి:** పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఈ రోజు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జిల్లా పోలీస్ స్పెషల్ పార్టీ, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, సాయుధ సిబ్బందితో దర్బార్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, ప్రజలకు నిస్వార్థ సేవలు అందించాలని సూచించారు. పోలీసులు తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుకోవాలని, దీని కోసం నిత్యం వ్యాయామం, యోగ చేయడం అలవర్చుకోవాలని తెలిపారు.విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకున్న ఎస్పీ, సిబ్బంది సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోలీసు అధికారుల వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.వేసవి తాపానికి పోలీస్ సిబ్బంది ఇబ్బంది పడకుండా బారక్స్‌లలో ఎయిర్ కూలర్లు, తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సిబ్బందిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో టౌన్ డీఎస్పీ తిరుపతి రావు, ఏఆర్ డీఎస్పీలు శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఆర్ఐలు అనిల్, భాస్కర్, సోములు, నాగేశ్వరరావు, ఆర్ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒకనిపై అత్యాచారం, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు

◆ **మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితునికి 20 ఏళ్ల జైలు శిక్ష ,25 వేల రూపాయల జరిమానా:ఎస్సై పి,మహేందర్‌కుమార్‌యాదవ్**

**మహాముత్తారం మార్చి4 నవభూమి:** మహముతారం మండలం కనుకునూరు గ్రామానికి చెందిన అట్టెం మల్లయ్య తండ్రి పైడయ్య, వయస్సు 46 సం" లు, కులం ఎస్టి కోయ, అను అతడు 2019 వ సంవత్సరంలో మండలానికి చెందిన ఒక మైనర్ యువతని అత్యాచారం చేసినందుకు గాను అతనిపై అత్యాచారం మరియు ఫోక్సో చట్టం కింద అప్పుటి అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓగా పని చేసిన ఎస్సై బి,రాము కేసు నమోదు చేయగా అప్పటి కాటారం సీఐ,కె శివప్రసాద్ నిందితున్ని అరెస్ట్ చేసినారు, ఆ తర్వాత సీఐ బి, హథిరాం మరి కొంతమంది సాక్షులను విచారించగా అప్పుడు కాటారం డిఎస్పీగా ఉన్న ప్రస్తుత భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్ కోర్టులో చార్జ్ షీట్ ఫైల్ చేసినారు. కేసు విచారణలో నిందితుడు అట్టెం మల్లయ్య పై నేరం రుజువు అయినందున భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. నారాయణబాబు గారు నిందితునికి 20 సంవత్సరంల జైలు శిక్ష మరియు 25,000 వేల రూపాయలు జరిమాన విధిస్తూ తీర్పు ఇవ్వనైనది. ఇట్టి కేసులో జిల్లా కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విష్ణువర్ధన్ రావు వాదనలు వినిపించగా కోర్టు లైసనింగ్ ఆఫీసర్ జీ. వెంకన్న ఏఎస్ఐ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ కే. రమేష్ సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ గారు గారు నిందితుడికి శిక్ష విధించడంలో సమర్థవంతంగా పనిచేసిన అప్పటి దర్యాప్తు అధికారిని, కేసు ట్రయల్ లో భాగంగా సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టడానికి కృషి చేసిన ప్రస్తుత కాటారం డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి గారిని సీఐ నాగార్జున రావు, అడవిముత్తారం ఎస్ఐ పి, మహేందర్ కుమార్ ను, పిపి, కోర్టు లైజని%శీ%గ్ ఆఫీసర్ మరియు కోర్టు పిసిలను ఎస్పీ అభినందించినారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల విజయం పట్ల బీజేపీ శ్రేణుల సంబరాలు





**కాటారం,మార్చి 4 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో మండల బీజేపీ పార్టీ నాయకుల ఆద్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల విజయం సంధర్భంగా విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాదు,మెదక్,కరీంనగర్ కు సంబందించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ - టీపియుఎస్ (తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంగం ) బలపరిచిన అభ్యర్థి మల్క కొమురయ్య విజయం సాధించిన సందర్బంగా మంగళవారం రోజున సాయంత్రం కాటారం మండల బీజేపీ పార్టీ ఆద్వర్యంలో బీజేపీ పార్టీ నాయకులు టపాకాయలు కాల్చి,మిటాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సంధర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ ఈ విజయం ఒక చరిత్ర అని,బీజేపీ కి వస్తున్న ఆదరణ చూసి అధికారంలో ఉన్న కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను నిలుపలేదని గతంలో ఉపాధ్యాయులకు మద్దతుగా బండి సంజయ్ నాయకత్వంలో ఉద్యమాన్ని గుర్తు ఉంచుకొని ఈ రోజు ఉపాధ్యాయుల అంత మల్క కొమురయ్య కి ఓటు వేసి మొదటి ప్రాధాన్యత ఓట్ల తో గెలిపించారు అని అన్నాడు. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతాం అని,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూడా తప్పకుండా గెలుస్తాం అని అన్నారు.ఈ విజయం స్పూర్తితో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు సాధిస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్,ఫిల్మ్ సెన్సర్ మెంబెర్ దుర్గం తిరుపతి, జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొమ్మాన భాస్కర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి, పాలిమేల మండల ఇంచార్జి పిల్లలమరి సంపత్, మలహార్ కన్వీనర్ ఆత్మకూరి స్వామి యాదవ్, నాయకులు సీనియర్ నాయకులు డోలి అర్జయ్య, మంత్రి సునీల్,జిల్లెల శ్రీశైలం, చీర్ల అశోక్ రెడ్డి, ఇజమూరి సదానందం,పాడి నరేష్,గుండా తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విహారయాత్రకు వెళ్లిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

**మహాముత్తారం మార్చి4 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ ఆధ్వర్యంలో విహారయాత్రకు వెళ్లడం జరిగింది. సుమారు 35 మంది విద్యార్థులు సమాచార సేకరణ మరియు క్షేత్ర పర్యటనలో భాగంగా విద్యార్థులు యునెస్కో గుర్తించిన రామప్ప దేవాలయం, గణపురంలోని కాకతీయుల కాలం నాటి కోటగుళ్ళు, ప్రపంచ పర్యాటక ప్రాంతం లక్నవరం సరస్సును దర్శించడం జరిగింది. అనంతరం ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ... విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడడం సహజమైన విషయమని, అందులో భాగంగానే విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం విహారయాత్రకు తీసుకెళ్లినట్లు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ...పుస్తకాలలో చదువుకున్న దేవాలయాలను, నీటీ సరస్సులను, ప్రత్యక్షంగా చూడడం ద్వారా చాలా అద్భుతంగా అనిపించిందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. కవిత, బి. అనిల్, ఎస్. అపర్ణ, ఏ శారద, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## లైన్ మెన్ దివాస్ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులను సన్మానించిన సబ్ ఇంజనీర్ కొమురయ్య



**మహాముత్తారం మార్చి4 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలో మార్చి 4 లైన్ మెన్ దివాస్ సందర్భంగా మహాముత్తారం విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ వి,కొమురయ్య మహాముత్తారం విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న లైన్ మెన్ లను, అన్ మ్యాన్డ్ లను సన్మానించారు. మహాముత్తారంలో అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందిస్తున్నందుకు, పంపిణీ లైన్లు మరియు ఉపకారణలను నిర్వహిస్తున్నందుకు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ మరియు అత్యవసర సేవలకు స్పందిస్తున్నందుకు, విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరిస్తూ అంకితభావంతో సేవ చేస్తున్నందుకు ఆయన అందర్నీ సన్మానిస్తూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ ఆర్ కుమారస్వామి, బి. బిక్యా నాయక్, లైన్మెన్ దశరథం, అసిస్టెంట్ లైన్ మెన్ కె. రమేష్, ఎం. సురేష్, అన్ మ్యాన్డ్ పి. సురేష్,కె.రమేష్, పి. రవీందర్, ఆర్ సమ్మయ్య, ఎం కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ఘనంగా జేఎంజే పాఠశాల వార్షికోత్సవ వేడుకలు




**పాలకుర్తి నవభూమి మార్చి 04** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం మధాపురం గ్రామంలోని జేఎంజే పాఠశాలలో 12వ సంవత్సర వార్షికోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ఆరోగ్య సిస్టర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిలుగా రెవరెండ్ సిస్టర్ పౌలిన్, రెవరెండ్ సిస్టర్ శౌరీలు, రెవరెండ్ ఫాదర్ ఆనంద్, రెవరెండ్ ఫాదర్ జోసెఫ్ హాజరై చిన్నారులను ఉద్దేశించి ప్రసంగించారు. మారుతున్న పోటి ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం అన్నారు. తల్లితండ్రుల కళలను విద్యార్థులు సాధించాలని కోరారు. విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.కళలు కంటున్న తల్లిదండ్రుల కోర్కెలను నెరవేర్చేందుకు విద్యార్థులు అహర్నిశలు కృషి చేయాలని సూచించారు.కాగా విద్యార్థుల ఆటా, పాటలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో సిస్టర్ ప్రదీపిక, ఇన్యాసమ్మ, శ్వేత, సునీత, మౌనిక, జే.మౌనిక, సోమలక్ష్మీ, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించినట్లు రాష్ట్ర చీఫ్ సెక్రటరికి కలెక్టర్ నివేదిక జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 4** నీట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించామని టెలి కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ సెక్రెటరీకి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ నివేదికలిచ్చారు.నీట్ పరీక్షల ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతికుమారి జిల్లాకలెక్టర్లను టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా... అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్తో కలిసి జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు.ఈసందర్భంగా కలెక్టర్ చీఫ్ సెక్రటరికి వివరిస్తూ,మే4న జరుగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025 పరీక్ష నిర్వహణకు జిల్లా కేంద్రంలో 3 పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు. సిద్దిపేట రోడ్లోని గీతాంజలి, హైదరాబాద్ రోడ్లోని సెయింట్ మేరీస్ పాఠశాలలను,హైవే ప్రక్కన ఉన్న క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలను డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండరి చేతన్ నితిన్లతో కలిసి సందర్శించడంతో పాటు పరిశీలించడం జరిగిందన్నారు.జిల్లా నుంచి (850) మంది విద్యార్థులు ఈనీట్ పరీక్షకు హాజరవు తున్నందున పరీక్ష నిర్వహణ కోసం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మౌలిక వసతులను స్వయంగా సందర్శించి పరిశీలించామన్నారు.విద్యార్థులు పరీక్షను రాసేందుకు విశాలమైనగదులు వెలుతురుతో పాటు కూర్చొని పరీక్ష వ్రాసేందుకు బెంచీలు, కుర్చీలు ఉన్నాయన్నారు. సీసీ కెమెరాల పనితీరుపరిశీలించామన్నారు.భద్రతదృష్ట్యా ప్రహరి గోడ ఉందన్నారు. విద్యుత్ సరఫరా, తాగునీరు, మూత్రశాలల సౌకర్యాలు ఉన్నాయని వివరించారు. అనంతరం కలెక్టర్ మున్సిపల్ అధికారులతో ఎల్ఆర్ఎస్ పై సమీక్షించారు. ఎల్ఆర్ఎస్ వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన పరచాలన్నారుఎల్ఆర్ఎస్ రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలుయజేయాలన్నారు.స్థలాల క్రమబద్ధీ కరణ ఎల్ఆర్ఎస్ పథకంలో 25 శాతం రాయితిని వినియోగించుకోవాలని ప్రజలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ కోరారు.26 ఆగస్టు 2020లో రూ1000 చొప్పున చెల్లించిన వారు నిబంధనలమేరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న అర్హులు వెంటనే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.వెంచర్లలో 10 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయిన వారు మిగతా ఫ్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు ఎన్ఆర్ఎస్ ఓపెన్ స్పేస్ రుసుము చెల్లించినచో 25శాతం రాయితీ సదుపాయం వర్తిస్తుందనితెలియజేయాలన్నారు. సంబంధిత సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ సేవలను పొందవచ్చునని, మార్చి 31 లోపు ఈఅవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. సందేహాల నివృత్తికి జిల్లా కలెక్టరేట్లో సహాయ కేంద్రం నెంబర్ 9948187334, జనగామ పురపాలక సహాయ కేంద్రం నెంబర్ 8978207205 లో సంప్రదించవచ్చునని తెలియజేశారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయంతో స్వీట్ల పంపిణీ

**మహాముత్తారం మార్చి4 నవభూమి:** మహాముత్తారం మండలం ములుగుపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో నల్లగొండ, వరంగల్, ఖమ్మం, జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించడం పట్ల ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు పిఆర్టియు మండల కమిటీ పక్షాన స్వీట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముందుగా పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు కామిడీ సతీష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి రాజేంద్రప్రసాద్ లు మాట్లాడుతూ... ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పి ఆర్ టి యు ముందంజలో ఉంటుందని అందుకే ఉపాధ్యాయ లోకం అధిక మెజార్టీతో గెలిపించి శ్రీపాల్ రెడ్డిని శాసనమండలికి పంపించడం జరిగిందన్నారు. త్వరలోనే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డికి స్వీట్ తినిపించి సహకరించిన ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి కొంకల గీతారెడ్డి, హనుమంతు, అజ్మీర మంజుల, రాంసింగ్, జయ మధుకర్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

